తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, డిసెంబర్ 30, 2025 | సంపుటి-2 సంచిక-16 పేజీలు-12
The Largest Readers Local Digital Daily



# దేవాలయాల్లో ముక్కోటి శోభ

- తెల్లవారు జాము నుంచే వైకుంఠ ద్వారం దర్శనాలు
- జిల్లా వ్యాప్తంగా కాంతులీనుతున్న వైష్ణవ దేవాలయాలు
- ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు



వివరాలు 2లో

## వేడుకలకు ముస్తాబైన ఆలయాలు

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని జిల్లాలోని వైష్ణవ దేవాలయాలు సర్వంగసుందరంగా ముస్తాబయ్యాయి. ధనుర్మాసంలో వచ్చే ఈ ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వార దర్శనానికి భక్తులు తరలివస్తారు. జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం, వేంకటేశ్వరాలయం, కూచన్పల్లి కూచాద్రి వెంకటేశ్వరస్వామి దేవాలయాలతోపాటు జిల్లాలోని పలు ఆలయాల్లో ఈ వేడుకలను వైభవోపేతంగా నిర్వహిస్తారు. పట్టణంతోపాటు చుట పక్కల గ్రామాల నుంచి భక్తులు వస్తుంటారు. ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడుతాయి. ఏకాదశి రోజున స్వామిని దర్శించుకుంటే ఇహపర సుఖాలు కల్గుతాయని భక్తుల నమ్మకం.

మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)




6

# గ్రేటర్‌లో మళ్లీ విభజన చిచ్చు

తెలంగాణ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీ ఎచ్ ఎం సి )ను మూడు కార్పొరేషన్లుగా విభజించే ఆలోచనలో ఉంది. ఇది హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌గా ఉండే అవకాశం ఉంది. డీ లిమిటేషన్ పూర్తయిన తర్వాత ఫిబ్రవరి **2026** నుంచి అమలు చేయాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

(పటాన్ చెరు, సిరి న్యూస్)

## సింగూర్ నీటి విడుదలపై రైతులకు స్పష్టత ఇవ్వాలి

- లేదా క్రాప్ హాలిడే ప్రకటించి నష్టపరిహారం చెల్లించాలి
- అయోమయంలో ఉన్న ఆయకట్టు రైతంగం
- పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి
- కలెక్టర్ రాహుల్ రాజ్ కు ప్రజావాణిలో వినతి పత్రం అందజేత



6

## రోడ్డు ప్రమాద మరణాలు 29 శాతం తగ్గుదల

- డీడీ కేసులు, గేమింగ్ యాక్ట్ కేసుల్లో చర్యలు
- దయల్-100 స్పందన సమయం గణనీయంగా మెరుగుదల
- మెదక్ జిల్లా ఎస్పీ.డి.వి. శ్రీనివాస రావు

4

3



# అక్రమ మట్టి దోపిడీ

### ధనార్జనే ధ్యేయంగా పరిశ్రమ యజమాని దందా

### ఐలా అధికారులకు పట్టుబడిన అక్రమార్కుడు

### కొండాపూర్ పారిశ్రామికవాడలో అక్రమ మట్టి రవాణా

అక్రమ మట్టి రవాణాకు హోదాతో సంబంధం లేదని నిరూపించాడు ఓ పరిశ్రమ యజమాని. ఈ పారిశ్రామిక ప్రాంతంలో ఓ పరిశ్రమకు చెందిన యజమాని మరో పరిశ్రమకు కేటాయించిన స్థలం నుండి అక్రమంగా మట్టిని తన సొంత పరిశ్రమకు తరలించడమే కాకుండా ఇతర పరిశ్రమలకు మట్టి తరలించడానికి ఒప్పందం కుదుర్చుకొని మట్టి రవాణా సాగిస్తున్నాడు. అక్రమ మట్టి తరలింపు చేస్తూ అటు ప్రభుత్వ ఆదాయనికి గండి కొడుతూ, పరిశ్రమల అధికారులను తప్పుదోవ పట్టించిన ఇలాంటి అక్రమ రాయుళ్లపై కేసు నమోదు చేయాలని కొండాపూర్ ప్రజలు మండిపడుతున్నారు. ఎట్టకేలకు అక్రమంగా మట్టి రవాణా చేస్తూ ఐలా అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. అక్రమ మట్టి రవాణా పై అధికారులకు పిర్యాదు చేయడం తో అధికారులు మూడు టిప్పర్లు, ఒక హిటాచి వాహనం ను సిజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

- మనోహరాబాద్,(సిరి న్యూస్)

## హత్నూరలో పంచముఖ పోటీ

- ఎవరి పాచికలు పని చేస్తాయో వేచి చూడాల్సిందే
- సర్పంచుల ఫోరం అధ్యక్షుడి పీఠం వరించేదెవరికో..?
- పదవిని దక్కించుకోవడం కోసం రహస్య మంతనాలు

4



# దేవాలయాల్లో ముక్కోటి శోభ

## వేడుకలకు ముస్తాబైన ఆలయాలు

- తెల్లవారు జాము నుంచే వైకుంఠ ద్వారం దర్శనాలు
- జిల్లా వ్యాప్తంగా కాంతులీనుతున్న వైష్ణవ దేవాలయాలు
- ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు



**మెదక్ ప్రతినిధి:డిసెంబర్ 29(సిరి న్యూస్)** వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని జిల్లాలోని వైష్ణవ దేవాలయాలు సర్వంగసుందరంగా ముస్తాబయ్యాయి. ధనుర్మాసంలో వచ్చే ఈ ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వార దర్శనానికి భక్తులు తరలివస్తారు. జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం, వేంకటేశ్వరాలయం, కూచన్పల్లి కూచాద్రి వెంకటేశ్వరస్వామి దేవాలయాలతోపాటు జిల్లాలోని పలు ఆలయాల్లో ఈ వేడుకలను వైభవోపేతంగా నిర్వహిస్తారు. పట్టణంతోపాటు చుట పక్కల గ్రామాల నుంచి భక్తులు వస్తుంటారు. ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడుతాయి. ఏకాదశి రోజున స్వామిని దర్శించుకుంటే ఇహపర సుఖాలు కల్గుతాయని భక్తుల నమ్మకం. వేడుకలు సందర్భంగా కోదండ రామాలయ కమిటీ చైర్మన్ బండ నరేందర్, వెంకటేశ్వరాలయ కమిటీ అధ్యక్షులు కంచి మధు నేతృత్వంలో వైకుంఠ ద్వారాన్ని నిర్మించి భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్నారు. జిల్లాలోని వైష్ణవ ఆయాలల్లో ఉత్తర ద్వారా దర్శనం, వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు జరుపుకోనున్నారు. వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా ఆలయాలన్నీ విద్యుద్దీపాలు, మామిడి తోరణాలు, పూలతో ఆలకంరించారు.

### తెల్లవారుజాము నుంచే దర్శనం

జిల్లా వ్యాప్తంగా వైష్ణవాలయాల్లో మంగళవారం తెల్లవారజామున 4 గంటల నుంచే ఉత్తరద్వార దర్శనానికి అనుమతిసా రు. జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో ప్రాతఃకాలం 3:30 గంటలకు శ్రీ సీతారాముల స్వాముల వారి వ మూలవిరాట్టులకు మహాక్షిభిషేకాలు, నివేదన, మంత్ర పుష్పం, తదితర విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. 4 గం టలకు వైకుంఠద్వారం వద్ద పుష్ప వేదికపైన ఆసీనులై ఉన్న స్వాములకు ప్రత్యేక పూజలు, సహస్రనామార్చనలు, నివేదనలు, సప్తహారతుల సమర్పణ, మంత్ర పుష్పం, అనతంరం వేదఘోష, మహదాశీర్వచనం ఉంటుంది. ఉదయం 5 గంటలకు మంగళవాయిద్యాలు వెంటరాగా వేద మంత్రోచ్చారణల నడుమ వైకుంఠ ద్వారం దర్శన పూజ నిర్వహిస్తారు.

### ముక్కోటి విశిష్టత

ముక్కోటి దేవతలు వైకుంఠంలో శ్రీమన్నారయణుని పూజించే రోజే ముక్కోటి ఏకాదశి, సూర్యడు ధనురాశిలోకి ప్రవేశిం చడంతో వచ్చే ఏకాదశినే వైకుంఠ ఏకాదశిగా పిలుస్తారు. ఆశాఢ శుద్ద ఏకాదశి నుంచి జగద్రక్షణ చింతనయను యోగ నిద్రలో ఉన్న శ్రీ మహావిష్ణువు మరలా కార్తీకశుద్ధ ఏకాదశి నాడు మేల్కొని బ్రహ్మాది దేవతలకు దర్శనమిచ్చే రోజే మ క్కోటి ఏకాదశి అని శాస్త్రాలు చెబుతున్నాయి. ఉత్తర ద్వారం నంచి మోక్షం ప్రసాదించుట చేత ఈ ఏకాదశి మో క్షదాఏకాదశి అని కూడా పేరు. ఎంతో పవిత్రమైన ఈ రోజున (మంగళవారం) ఉత్తర ద్వారంలో గరుడ వాహనంపై వేంచేసి ఉన్న శ్రీ మహావిష్ణువును ఎవరైతే సేవిస్తారో వారికి భగవాదానుగ్రహం, మోక్షం, సిద్ధిస్తాయని శాస్త్రాలు చెబుతున్నాయి.

### భక్తులకు ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు

ముక్కోటి ఏకాదశి ని పురస్కరించుకొని దేవాలయాలకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. మెదక్ లోని వెంకటేశ్వర ఆలయం వద్ద భక్తులు క్యూ లైన్ లో వెళ్లేందుకు భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. దేవాలయాల వద్ద భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పట్టణ సిఐ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేస్తున్నారు.



## తెల్లవారుజాము నుంచే ఉత్తర ద్వార దర్శనం

- శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వెంకటాపూర్ లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు తరలిరావాలని భక్తజనానికి దేవస్థానం వారి విజ్ఞప్తి

**తూప్రాన్ డిసెంబర్ 29 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో కొలువుదీరిన శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామిగా కొలువుదీరి ప్రసిద్ధి చెందుతున్న స్వామిగా కొలిసి మొక్కుతే కోరికలు తీర్చే ఇలవేల్పుగా భక్తులు కోరుకున్న కోరికలను తీరుస్తున్న అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కలియుగ దైవంగా అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆపదమక్కుల వాడు అనాధ రక్షకుడిగా విరజిల్లుతున్న శ్రీ వారి దేవాలయం నందు పవిత్ర వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా ఈ రోజు తెల్లవారి జామున 5 గంటలకు పుష్యమాసము ఉత్తర ద్వారా దివ్యదర్శన భాగ్యము పొందగలరని అశేష సంఖ్యలో భక్తజనం పాల్గొనాలని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి కృపాకటాక్షా పొంది సుఖ సంతోషాలతో ఆయుష ఆరోగ్యాలతో పాడి పరిశ్రమ వ్యవసాయ రంగాలలో ప్రజలంతా పిల్లాపాపలతో ఆనందంగా ఉండాలని స్వామి వారి సేవలో పాల్గొనాలని వెంకటాపూర్ గ్రామ ప్రజలు యువకులు సాయ సహకారాలు అందించాలని స్వామి వారి పూజా అనంతరం తీర్థ ప్రసాదాలు అన్న వితరణ కార్యక్రమాలు ఉంటాయని వెంకటేశ్వర స్వామి దేవస్థాన నిర్వాహకులు నాగరాజు బాబా వెంకటాపూర్ గ్రామస్తులు తెలిపారు







## ఉత్తర ద్వారం దర్శనానికి ముస్తాబైన కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం

- ముక్కోటి ఏకాదశి ఉత్తరధార దర్శనం
- ముస్తాబైన వైష్ణవ దేవాలయం
- వేకువజామునుంచే స్వామివారి దర్శనానికి ఏర్పాట్లు

**(సిరి న్యూస్, గుమ్మడిదల)** : ఈ నెల 30 న వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మండల కేంద్రమైన గుమ్మడిదల లోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం ముస్తాబయింది. ఉత్తర ద్వారం నుండి భక్తులు స్వామివారిని దర్శించుకునేలా ఆలయ వంశపారపర్య ధర్మకర్తలు అన్ని ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు వస్తారని ఆలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్రెడ్డి, కమిటీ సభ్యులు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పుష్య శుద్ధ ఏకాదశి ముక్కోటి ఏకాదశి అంటారు దీనిని వైకుంఠ ఏకాదశి అని హరివాసరమణి పిలుస్తారు మన పండుగలు అన్ని నక్షత్ర గమనం మీద ఆధారపడి ఉంటాయి ఈరోజు విష్ణు నక్షత్రం పూర్తిగా అంటే తెల్లవారుజామున సూర్యోదయానికి పూర్వమే ఆకాశంలో దర్శనమిస్తుంది ముక్కోటి నాడు వైకుంఠ ద్వారాలను తెరుస్తారని దక్షిణాయన కాలంలో ఇప్పటివరకు చనిపోయిన వారంతా ఇప్పుడు పరమపదంలోకి ప్రవేశిస్తారని భావన అందుకే దీన్ని స్వర్గ ద్వారం అని అంటారు.



### ఉతర ద్వారా దర్శనం ఏర్పాట్లు పూర్తి

ఈనెల 30 న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనంకు వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలను తీసుకున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు బాల్రెడ్డి, సభ్యులు, వంశపారంపర్య ధర్మకర్తలు నరసింహా చార్యులు తెలిపారు.

# అక్రమ మట్టి దోపిడీ



- కొండాపూర్ పారిశ్రామిక వాడలో అక్రమ మట్టి రవాణా
- ధనార్జనే ధ్యేయంగా పరిశ్రమ యజమాని దందా..
- ఐలా అధికారులకు పట్టుబడిన అక్రమార్కుడు



**మనోహరాబాద్, డిసెంబర్ 29 (సిరి న్యూస్) :** ఓ పరిశ్రమ యజమాని పరిశ్రమల యాజమాన్యం ముసుగులో అక్రమ మట్టి దోపిడీకి పాల్పడుతున్నాడు. అక్రమంగా మట్టి రవాణా చేస్తూ ఐలా అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. ఈ సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కొండాపూర్ పారిశ్రామిక వాడలో చోటుచేసుకుంది. అక్రమ మట్టి రవాణాకు హోదాతో సంబంధం లేదని నిరూపించాడు ఓ పరిశ్రమ యజమాని. ఈ పారిశ్రామిక ప్రాంతంలో ఓ పరిశ్రమకు చెందిన యజమాని మరో పరిశ్రమకు కేటాయించిన స్థలం నుండి అక్రమంగా మట్టిని తన సొంత పరిశ్రమకు తరలించడమే కాకుండా ఇతర పరిశ్రమలకు మట్టి తరలించడానికి ఒప్పందం కుదుర్చుకొని మట్టి రవాణా సాగిస్తున్నాడు. గత రెండు రోజుల నుండి టీజీఐసీసి స్థలం నుండి తన పరిశ్రమతో పాటు ఇతర పరిశ్రమలకు మట్టిని అక్రమ రవాణా చేస్తూ డబ్బు సొమ్ము చేసుకుంటున్నాడు. అక్రమ మట్టి తరలింపు చేస్తూ అటు ప్రభుత్వ ఆదాయని కి గండి కొడుతూ, పరిశ్రమల అధికారులను తప్పుదోవ పట్టించిన ఇలాంటి అక్రమ రాయుళ్లపై కేసు నమోదు చేయాలని కొండాపూర్ ప్రజలు మండిపడుతున్నారు. అక్రమ మట్టి రవాణా పై అధికారులకు పిర్యాదు చేయడం తో అధికారులు మూడు టిప్పర్లు, ఒక హిటాఛి వాహనం ను సిజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమంగా మట్టి తరలిస్తే ఎంతటి స్థాయి వ్యక్తులు అయిన చర్యలు తప్పవని ఐలా మేనేజర్ దుర్గా ప్రసాద్ హెచ్చరించారు. ఈ అక్రమ మట్టి రవాణా చేస్తున్న అక్రమార్కుడైన పరిశ్రమ యజమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ పారిశ్రామిక వాడలో ఇటీవలే పరిశ్రమల యజమానులు ఒక యూనియన్ ఏర్పాటు చేసుకున్నారు. ఆ యూనియన్ నాయకుల అండదండలతోనే ఈ అక్రమ మట్టి రవాణా సాగిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. ఇదిలా ఉండగా ఈ వాడలో జోరుగా అక్రమ బ్లాస్టింగ్లను ఏర్పాటు చేసి బండరాళ్లను పగలగొడుతున్నారు. అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.








# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్, డిసెంబర్ 29(సిరిన్యూస్)** ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఆర్అండ్ బి , ఇంజనీరింగ్,పోలీస్,ఫారెస్ట్, తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అధికారులు తప్పనిసరిగా ఇసుక కొనుగోలు నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు.ప్రభుత్వ నిర్మాణాల కోసం అవసరమైన ఇసుకను సాండ్ బజార్లో నిలవ చేస్తాం అన్నారు. ఇప్పటికే నర్సాపూర్ లో సాండ్ బజార్ ప్రారంభించడం జరిగిందని,మెదక్ లో త్వరలో ప్రారంభించుకోబోతున్నామని ఎక్కడ కూడా ఇసుక అక్రమ రవాణాకు తావు లేకుండా, యంత్రాలు ఉపయోగించి సాండ్ ను రవాణా చేసిన ఎడల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైతే ఇసుక అవసరం ఉంటుందో టీజీఎండిసి ద్వారా ద్వారానే కొనుగోలు చేయాలన్నారు. సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఒక ఫార్మాట్ అందించడం జరిగిందని, ఇసుక అవసరాలను అందులో పొందుపరిచి అందజేయాలన్నారు . ఇలా చేయడం ద్వారా సాండ్ బజార్లో వారికి అవసరం అవసరానికి తగ్గట్టుగా ఇసుక అందుబాటులో ఉంచుతామన్నారు, ఇల్లీగల్ మైనింగ్ ఎక్కడ జరగకూడదాని, మైనింగ్ జరుగుతున్నట్లు ఇన్ఫర్మేషన్ ఉంటే తెలపండి చట్టాలకు అనుగుణంగాతక్షణం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు . ఇల్లీగల్ సాండ్ మైనింగ్ ల ఏరియాలలో సీసీటీవీ ల కెమెరా ల ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేపడుతున్నట్లు వివరించారు . వాటిని ఆధారాలుగా చేసుకుని కేసులు నమోదు చేస్తామన్నారు. ఫారెస్ట్ ల్యాండ్ నుంచి ఇసుక రవాణా జరుగుతుందని సమాచారం ఉందన్నారు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తనిఖీలు నిర్వహించి అటువంటి వారికి చట్టపరమైన చర్యలకు సిఫార్సు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సాండ్ బజార్ ఆన్లైన్ ద్వారా అందుబాటులో ఉందని తప్పనిసరిగా అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకోవాలన్నారు.ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడం జరిగిందని ఆ ప్రాంతాలలో గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య డిఆర్ఓ భుజంగ రావు, ఆర్డిఓ రమాదేవి, నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు,ఈడి మైన్స్ సంజయ్ కుమార్, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఆర్ ఐ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ పోలీస్, పోలీస్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హత్నూరలో పంచముఖ పోటీ

## సర్పంచుల ఫోరం అధ్యక్షుడి పీఠం వరించేదెవరికో..?

## పదవిని దక్కించుకోవడం కోసం రహస్య మంతనాలు

## ఎవరి పాచికలు పని చేస్తాయో వేచి చూడాల్సిందే











**హత్నూర డిసెంబర్ 29(సిరి న్యూస్)** : హత్నూర మండలం సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడి పీఠం ఎవరిని వరించనుందో అనే చర్చ హాట్ టాపిక్ గా మారింది. ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు పాలనా పగ్గాలు చేపట్టి ఇరవై రోజులు కావస్తున్న నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టి సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడి పీఠంపై పడింది. ఇప్పటికే కొందరు ఆశావహులు ఎలాగైనా అధ్యక్షుడి పదవిని దక్కించుకోవాలన్న పట్టుదలతో ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డితో పాటు జిల్లా, రాష్ట్రస్థాయి నేతలతో సంప్రదింపులు జరిపినట్టు సమాచారం. హత్నూర మండలం లోని38 గ్రామ పంచాయతీల్లో 23 పంచాయతీలను కాంగ్రెస్ కైవసం చేసుకోగా,ఇండిపెండెంట్-1 , బిజెపి-2 , బిఆర్ఎస్-1 2 పంచాయతీలను స్వాధీనం చేసుకున్నారు.కాగా కాంగ్రెస్ సర్పంచుల సంఖ్య కోరంకు సరిపడా ఉండడంతో కాంగ్రెస్ సర్పంచుల వర్గానికే అధ్యక్ష పీఠం దక్కే అవకాశం మెండుగా ఉందనే విషయం ప్రజల్లో వ్యక్తమవుతుంది.అయితే ఆ అధ్యక్ష పదవి ఎవరిని వరించనుందో అనే చర్చ మాత్రం జోరుగా సాగుతోంది. చీక్ మద్దూర్ గ్రామ సర్పంచ్ వీరన్న గారి ప్రవీణ, సాదుల్ నగర్ సర్పంచ్ కర్రె లక్ష్మి, కొన్యాల గ్రామ సర్పంచ్ దానంపల్లి సుజాత,గుండ్ల మాచునూర్ గ్రామ సర్పంచ్ బేగరి శ్రీహరి, లింగాపూర్ సర్పంచ్ చార్ల మణిదీప్ అధ్యక్ష పదవి రేసులో ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. గతంలో బిఆర్ఎస్ లో పార్టీ మండలాద్యక్షుడిగా చక్రం తిప్పిన వీరన్న గారి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రోద్బలంతో కాంగ్రెస్ పార్టీలో చేరి తన భార్య ప్రవీణను సర్పంచిగా గెలిపించుకుని తనకున్న ప్రజాబలాన్ని చాటుకుని సర్పంచుల ఫోరం అధ్యక్షుడి రేసులో ఉండగా,కాంగ్రెస్ పార్టీ మండలాద్యక్షుడిగా ఉన్న కర్రె కృష్ణ తన భార్య లక్ష్మిని సర్పంచిగా గెలిపించుకుని అదే రేసులో ఉన్నట్లు తెలుస్తోంది.వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలుగా కొనసాగి ప్రస్తుతం సర్పంచ్ గా గెలుపొందిన దానంపల్లి సుజాత సైతం బరిలో ఉందనేది సమాచారం.ఇదిలా ఉండగా ఎంతో ప్రజాదారణ పొంది సర్పంచులుగా గెలుపొందిన బేగరి శ్రీహరి,చార్ల మణిదీప్ లు కూడా అధ్యక్ష పీఠం దక్కించుకోవడం కోసం పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.అధ్యక్ష పీఠంపై గురి పెట్టిన ఎవరి అస్త్రం పని చేస్తుందో వేచి చూడాల్సిందే.

# రోడ్డు ప్రమాద మరణాలు 29 శాతం తగ్గుదల

- **డీడీ కేసులు, గేమింగ్ యాక్ట్ కేసుల్లో కఠిన చర్యలు**
- **డయల్-100 స్పందన సమయం గణనీయంగా మెరుగుదల**
- **మెదక్ జిల్లా ఎస్పీ.డి.వి. శ్రీనివాస రావు**

**మెదక్, డిసెంబర్ 29(సిరిన్యూస్** 2025 సంవత్సరంలో మెదక్ జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాద మరణాలు సుమారు 29 శాతం తగ్గినట్లు జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు సోమవారం వెల్లడించారు. అలాగే ఆర్థిక లాభం కోసం జరిగిన దోపిడీలు, ఆస్తి వివాదాల నేపథ్యంలో జరిగిన హత్యలు, రాత్రి సమయాల్లో ఇళ్లలో జరిగిన దొంగతనాలు, చైన్ స్నాచింగ్, మోసాలు, హత్యాయత్నాలు వంటి ప్రధాన నేరాలు 2024 సంవత్సరంతో పోల్చితే 2025లో గణనీయంగా తగ్గినట్లు తెలిపారు. ఈ విజయాలు సమర్థవంతమైన ముందస్తు పోలీసింగ్, పటిష్టమైన నిఘా చర్యలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, అలాగే వివిధ శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం వల్ల సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. నిరంతర పర్యవేక్షణ, పోలీసుల దృశ్యమానత పెంపు, ప్రజల భాగస్వామ్యంతో కూడిన కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ కార్యక్రమాల ద్వారా నేరాల గుర్తింపు, విచారణ, స్పందన మరింత బలపడిందని తెలిపారు. ఫలితంగా ప్రజా భద్రత మెరుగుపడి, పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసం మరింత పెరిగిందని చెప్పారు. 2024తో పోల్చితే 2025లో రోడ్డు ప్రమాదాలు 29 శాతం తగ్గుదల నమోదు కావడం సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సాయంత్రం 2 గంటల పాటు వాహన తనిఖీలు చేయడం వలనే రోడ్డు ప్రమాద మరణాలు ఘననీయంగా తగ్గిందని స్పష్టం చేశారు. అలాగే 2024తో 6500 కేసులు నమోదు చేయగా 2025 సంవత్సరంలో మొత్తం 11,800 డీడీ (DD) కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.

### గేమింగ్ యాక్ట్ కేసుల వివరాలు:

2024 సంవత్సరంలో గేమింగ్ యాక్ట్ కింద 38 కేసులు నమోదు కాగా, 265 మంది అరెస్టు చేయడం జరిగిదని, రూ.9 లక్షల 70 వేల నగదు సీజ్ చేయడం జరిగింది. 2025 సంవత్సరంలో గేమింగ్ యాక్ట్ కింద 73 కేసులు నమోదు కాగా, 472 మంది అరెస్టు చేయడం జరిగి, రూ.18 లక్షల 18 వేల నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.




### డయల్-100 కాల్స్ వివరాలు:

2024 సంవత్సరంలో డయల్-100కు సుమారు 38,000 కాల్స్ రాగా, సగటు స్పందన సమయం 8 నిమిషాలుగా ఉండేదని తెలిపారు. 2025 సంవత్సరంలో 37,872 కాల్స్ అందగా, సగటు స్పందన సమయం 4.33 నిమిషాలకు తగ్గిందని వెల్లడించారు.

అలాగే గ్రామపంచాయితీ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తుతో కీలక పాత్ర పోషించామని, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని వెల్లడించారు.ప్రజలు పోలీస్ శాఖతో కలిసి పనిచేసినప్పుడే శాంతియుత, సురక్షిత సమాజం సాధ్యమవుతుందని పేర్కొంటూ, ఏ చిన్న సమాచారం అయినా పోలీసులకు అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# రాజకీయం.. సామాజిక సేవ @ తాటి పవన్ కుమార్ గుప్తా!



- 20 ఏళ్ళలో మూడుసార్లు ఉప సర్పంచ్‌గా ఎన్నిక
- టీడీపీ నుంచి రాజకీయ ప్రస్థానం
- మండల బీఆర్ఎస్ యువత అధ్యక్షునిగా సేవలు
- గ్రామ ప్రజల సేవే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు

**దశాబ్దాలుగా రాజకీయంలో ఉంటూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతూ..తల్లిదండ్రుల అడుగుజాడల్లో నడుస్తూ రాజకీయంలో అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తున్నారు తాటి పవన్ కుమార్ గుప్తా. శివ్వంపేట మండలం గంగాయపల్లి గ్రామానికి చెందిన తాటి పవన్ కుమార్ గుప్తా అటు రాజకీయాల్లోనే కాకుండా సామాజిక సేవలో సైతం ముందుంటున్నారు. తెలుగుదేశం పార్టీలో రాజకీయ ప్రస్తానం ప్రారంభించి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ యువత విభాగం మండల అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. మూడుసార్లు ఉపసర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టారు. తాటి పవన్ కుమార్ గుప్తా రాజకీయ ప్రస్థానంపై సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం.**

**శివ్వంపేట,(సిరిన్యూస్)**



### రాజకీయ ప్రవేశం...

తల్లిదండ్రులు అడుగుజాడల్లో 2006లో తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డ్ మెంబర్గా గెలిచి అతి చిన్న వయసులో 21 సంవత్సరాలకి ఉపసర్పంచ్ పదవి బాధ్యతలు చేపట్టారు. గత 20 సంవత్సరాలుగా గంగాయపల్లి పల్లి గ్రామపంచాయతీకి వరుసగా నాలుగు సార్లు వార్డ్ మెంబర్గా మూడుసార్లు ఉప సర్పంచ్ ఎన్నికవుతూ వస్తున్నారు తాటి పవన్ కుమార్ గుప్తా.

### మండల యువత విభాగ అధ్యక్షుడుగా బాధ్యతలు...

గంగాయపల్లి గ్రామలో ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకొని ప్రతి ఆపదలో నేనున్నానంటూ ముందుండి రాజకీయ కార్యకలాపాలకు చురుకుగా పాల్గొన్నారు. 2019 సంవత్సరంలో మండల పరిషత్ ఎన్నికల్లో చెంది ఎంపిటిసి అభ్యర్థిని ఏకగ్రీవం చేయడంతో బిఆర్ఎస్ పార్టీలో పెద్దలు నన్ను గుర్తిచారు. కాబట్టి తాజా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మాజీ జడ్పీ కో ఆప్షన్ నెంబర్ మన్సూర్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజా రమణ గౌడ్, మరియు శివంపేట్ మండలం బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తల సహకారంతో శివంపేట్ మండల యువత విభాగ అధ్యక్షుడుగా నియమించడం జరిగింది.

### పబ్బ మహేష్ గుప్త సహకారంతో ఆర్థిక సహాయాలు

గంగాయపల్లి గ్రామ ప్రజలలో కుల మతాలు, పార్టీలకు అతీతంగా ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా సహకారంతో మరణించిన వారి కుటుంబానికి నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయం, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం, ఆడపడుచు వివాహాలకు పుస్తె మట్టెలు, యువకులకు క్రీడా సామాగ్రి, గుడి గోపురాలకు విరాళాలు గ్రామానికి వీధిలైట్లు అందజేశారు. కాగా గత 20 సంవత్సరాలుగా తనను నమ్మి గంగాయపల్లి గ్రామ ప్రజలు నాలుగుసార్లు వార్డు సభ్యునిగా, మూడుసార్లు ఉప సర్పంచ్ గా అవకాశం కల్పించిన ప్రజలకు పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### మూడుసార్లు ఉప సర్పంచ్ గా...

ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తరపున 2006 సంవత్సరం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి గంగా పల్లి గ్రామపంచాయతీ 8 వార్డులలో ఆరు వార్డులు గెలిచి సర్పంచ్ అభ్యర్థి దాసరి శంకర్ 1 ఓటుతో గెలిపించుకోవడం జరిగింది. తెలుగుదేశం పార్టీ తరపున ఆరు వార్డులు మెంబర్లు గెలవడం వల్ల అతి చిన్న వయసులో ఉన్న తాటి పవన్ కుమార్ గుప్తా వార్డ్ మెంబర్ గా అధిక మెజారిటీతో గెలుపొంది మొదటిసారిగా ఉపసర్పంచ్ బాధితులు చేపట్టారు. అయినప్పటికీ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న గ్రామంలో తెలుగుదేశం పార్టీ, మండల అధ్యక్షుల సహకారంతో ప్రజల కష్టసుఖాల్లో ముందుండి గంగాయపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ఉంచడం జరిగింది . దానికిగాను 2013 సంవత్సరంలో స్థానిక సంస్థల ఎన్నికలు నగర మోగింది.



మరల స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున సర్పంచ్ వార్డు మెంబర్ పోటీ చేయడం జరిగింది. ప్రజలు మాపై నమ్మకంతో ఆరు వార్డు సభ్యులు, సర్పంచ్ అభ్యర్థిని గెలిపించుకోవడం జరిగింది. రెండవసారి తెలుగుదేశం పార్టీ తరపున ఆరు వార్డు సభ్యులు గెలిపించుకోవడం వల్ల మరల ఉపసర్పంచ్ బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 2014లో ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ ఏర్పడిన తర్వాత నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. రెండవసారి ఉపసర్పంచ్ బాధ్యతలు చేపట్టిన పదవి కాలంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహకారంతో గంగాయపల్లి గ్రామాన్ని సుమారు రెండు కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, మురికి కాలువలు స్మశాన వాటిక మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ లో భాగంగా ఐదు చెరువులు పునరుద్ధరించి, నూతన నీళ్ల ట్యాంకులను తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది. 2025 సంవత్సరంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్, 8 వార్డు సభ్యులు పోటీలో పాల్గొన్నారు, సర్పంచ్ అభ్యర్థి రాజలింగం అతి స్వల్ప ఓట్లతో పరాజయం చెందారు. కానీ 8 వార్డులలో ఐదు వార్డులు బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. ముచ్చటగా మూడవసారి తాటి పవన్ కుమార్ గుప్త ఉపసర్పంచ్ బాధ్యతలు చేపట్టారు.





# సింగూర్ నీటి విడుదలపై రైతులకు స్పష్టత ఇవ్వాలి

- లేదా క్రాప్ హాలిడే ప్రకటించి నష్ట పరిహారం చెల్లించాలి.
- అయోమయంలో ఉన్న ఆయకట్టు రైతంగం
- పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం.
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి.
- కలెక్టర్ రాహుల్ రాజ్ కు ప్రజా వాణిలో వినతి పత్రం అందజేత



**మెదక్, డిసెంబర్ 29(సిరిన్యూస్) :** సింగూర్ నీటి విడుదలపై రైతులకు స్పష్టత ఇవ్వాలని, లేదా క్రాప్ హాలిడే ప్రకటించి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతిపత్రం అందజేశారు.అనంతరం పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...సింగర్ ప్రాజెక్ట్ నుంచి ఘనపూర్ ఆయకట్టకు నీటి విడుదలపై ప్రభుత్వం ఎలాంటి అధికారికంగా ప్రకటన చేయకపోవడంతో అయోమయంలో జిల్లా రైతంగం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సింగూర్ నుండి ఘనపూర్ ఆయకట్టకు నీటిని విడుదల చేయిస్తా రా,లేదా క్రాప్ హాలిడే ప్రకటించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.సింగూర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తే ఘనపూర్ ఆయకట్ట కింద పంటలు సాగుతాయని, ప్రభుత్వం ఇప్పటికీ సింగూర్ నీల విషయంలో అధికారికంగా ప్రకటన చేయకపోవడం రైతులను అయోమయానికి గురి చేస్తుందని ప్రభుత్వం మొండి వైఖరి తాగదని ఎదవ చేశారు. బిఆర్ఎస్ అయంలో ప్రతి పంటకు నీళ్లు ఇచ్చి పంట కూడా కొన్న ఘనత కేసీఆర్ గారిది అని అన్నారు. సింగూర్ నుండి నీళ్లను హైదరాబాద్కు తీసుకెళ్లకుండా రతన్య చర్యలు ఏర్పాటు చేసి,మెదక్ జిల్లాకె సింగ్ నీళ్లు అంకితం చేసింది కేసీఆర్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని మండిపడ్డారు.వానకాలం జరిగిన నష్టపరిహారం ఇప్పటివరకు రైతులకు చెల్లించలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సింగూర్ నుండి నీటిని విడుదల చేస్తారా లేదా క్రాఫ్ హాలిడే ప్రకటించి రైతులకు నష్టపరిహారం చెల్లిస్తారా అనే విషయమై ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నామని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, మాజీ ఎంపీపీలు కొత్తపల్లి కిష్టయ్య,దుర్గయ్య, మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు సోములు,మాజీ కౌన్సిలర్లు విశ్వం, మాయ మల్లేశం చంద్రకళ,సోహెల్, పట్టణ పార్టీ కోకన్వీనర్లు కృష్ణ గౌడ్ లింగారెడ్డి, సర్పంచ్ లు సాంబశివ రావు, మ్యాకల.సాయిలు,పాపన్నపేట్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి నాయకులు కండెల. సాయిలు, ఏనుగుల.రాజు,మెడిశెట్టి. శంకర్ బట్టి. ఉదయ్, రామచంద్ర రె డ్డి మోహన్ నాయక్ శ్రీనాథ్ రావు, సంగమేశ్వర్, బద్రి. మల్లేశం,మాజీ సర్పంచ్ లు, మెదక్ పట్టణం, మెదక్, హవెలిఘనపూర్, పాపన్నపేట మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## సింగూరు ప్రాజెక్టు మరమ్మత్తులు

- రబీ పంటకు సాగు జలాల అందించలేం
- ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు

**పుల్కల్ డిసెంబర్ 29 (సిరి న్యూస్)** సింగూరు ప్రాజెక్టు మరమ్మత్తుల కారణంగా రబీ 2025-26 సీజన్‌లో ఘనపూర్ ఆనకట్టు (వనదుర్గ ప్రాజెక్టు) ఆయకట్టుకు సాగునీరు విడుదల చేయలేమని ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు తెలిపారు. వనదుర్గ ప్రాజెక్టు పరిధిలోని కుల్చారం, మెదక్, హవేళీ ఘనపూర్, పాపన్నపేట మండలాల ఆయకట్టు రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు. సింగూరు ప్రాజెక్టు మరమ్మత్తులు కొనసాగుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

# గ్రేటర్‌లో మళ్లీ విభజన చిచ్చు




**కేవి రవీందర్, (పటాన్ చెరు, సిరి న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీ ఎచ్ ఎం సి)ను మూడు కార్పొరేషన్లుగా విభజించే ఆలోచనలో ఉంది. ఇది హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌గా ఉండే అవకాశం ఉంది. డీ లిమిటేషన్ పూర్తయిన తర్వాత ఫిబ్రవరి 2026 నుంచి అమలు చేయాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

### ప్రస్తావిత విభజన

జీ ఎచ్ ఎం సి ను మూడు స్వతంత్ర మున్సిపల్ కార్పొరేషన్లు గా చేయాలని ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ప్రతి కార్పొరేషన్ కు నాలుగు జోన్లు కేటాయించేలా 12 జోన్ల ను (ప్రస్తుతం ఉన్నవి) విభజిస్తారు.

హైదరాబాద్ కార్పొరేషన్

సికింద్రాబాద్ కార్పొరేషన్

సైబరాబాద్ కార్పొరేషన్

### నేపథ్యం

ఇటీవల జీ ఎచ్ ఎం సి 27 మున్సిపాలిటీలు,

51 పంచాయతీ లతో విస్తరించి 12 జోన్లు, 60 సర్కిల్స్, 300 వార్డులుగా మారింది. ఈ విస్తరణ తర్వాత పరిపాలన సమస్యలు పెరిగాయి. కాబట్టి మూడు భాగాలుగా విభజన చేయాలనే ప్రతిపాదన కూడా వచ్చింది. పాత ట్రైఫర్కేషన్ (2015) ప్రతిపాదన ఉన్నాదానిని డ్రాప్ చేసారు. కానీ ఇప్పుడు మళ్లీ చర్చలో ఉంది. డీ లిమిటేషన్ ఫైనల్ నోటిఫికేషన్ డిసెంబర్ 2025 లో విడుదలైంది. హైకోర్టు క్లియరెన్స్ తర్వాత ఫిబ్రవరి 10 నుంచి మూడు కార్పొరేషన్లు అమలు చేయాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ప్రస్తుతం ఫైనల్ నిర్ణయం రాకపోయినా, జీ ఎచ్ ఎం సి కౌన్సిల్ టర్మ్ ముగిసిన తర్వాత ఎన్నికలకు ముందు అమలు చేసే అవకాశం ఉందనీ తెలుస్తోంది.

విశ్వస నీయ సమాచారం ప్రకారం....

మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని మూడు కార్పొరేషన్లు గా తెలంగాణ సర్కార్ విభజన చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

1. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ - 100 వార్డులు
2. గ్రేటర్ సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ - 100 వార్డులు
3. గ్రేటర్ సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్- 100 వార్డులు

మూడు కార్పొరేషన్లకు కలిపి మొత్తం 3 మేయర్లు ఉంటారు.

### ప్రతి కార్పొరేషన్ లో

- 20 సర్కిళ్లు
- 5 జోన్లు
- ప్రతి జోన్‌కు 4 సర్కిళ్లు

ఉంటాయనీ తెలుస్తోంది.

ఐ ఏ ఎస్ అధికారులే కమీషనర్ లు

ఇదిలా ఉంటే ప్రతి కార్పొరేషన్‌కు సెక్రటరీ స్థాయి ఐఏఎస్ అధికారి కమిషనర్‌గా నియమించే అవకాశాలు ఉన్నాయి.

# సాయి చైతన్య విద్యార్థుల ప్రతిభ




పెద్ద శంకరంపేట డిసెంబర్ 29( సిరి న్యూస్) : మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట గ్రామంలోని శ్రీ సాయి చైతన్య ఉన్నత పాటశాలలోని విద్యార్థిని విద్యార్థులు 21-12-2025 (ఆదివారం) నాడు హైదరాబాద్ లో నిర్వహించిన ఇట్రిక్స్ కిడ్స్ ఫెయిర్ 2025 వరల్డ్ ఆఫ్ రోబోటిక్స్ మరియు ఏఐ కార్యక్రమములో మొట్ట మొదటి సారిగా పాల్గోని మొదటి బహుమతిని సాదించారు. హైదరాబాద్లో జరిగిన ఆ కార్యక్రమానికి దేశవిదేశాలలో ఎంతో మంది వీక్షించటానికి వచ్చారు ఎన్నో ఇంటర్నేషనల్ పాఠశాలలోని విద్యార్థులు పాల్గొన్నారు. వారందరిలో..పెద్దశంకరంపేట్ గ్రామంలోని శ్రీ సాయి చైతన్య పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతిని సాదించడం ఎంతో గర్వకారణంగా ఉంది. అని కరస్పాండెంట్ అన్నారు కార్యక్రమం లో 6వ తరగతి , 7వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు , జోసెఫ్ జడ్సన్(6వ తరగతి) , అయిషా సిద్దికా(6వ తరగతి) ప్రహ్లావి(6వ తరగతి), లాస్య(6వ తరగతి), హిమాన్ష్(6వ తరగతి) సహస్ర(7వ తరగతి), అన్విత,(7వ తరగతి) హర్షిత,(7వ తరగతి), వీరందరు పాల్గొన్నారు. అయిషా సిద్దికా జోసెఫ్ జడ్సన్ విరిద్దరు ప్రథమస్థానం సాధించడం మాకు ఎంత గర్వంగా ఉంది. ఈ సంవత్సరం మొదటి సారిగా విద్యార్థులకు విద్యాతో పాటు రాబోయే టెక్నాలజిని దృష్టిలో పెట్టికోని ఏఐ ని ప్రారంబించము ప్రారంబించిన మొదటి సంవత్సరమే ఇట్రిక్స్ లో జరిగినా కిడ్స్ ఫెయిర్లో ఇంటర్నేషనల్ పాఠశాలలు పాల్గొన్న పెద్ద శంకరంపేట్ గ్రామానికి చెందిన శ్రీ సాయి చైతన్య పాఠశాల ప్రథమ బహుమతి సాదించడం మాకు చాలా ఆనందంగా ఉంది ఆకార్యక్రమానికి వచ్చిన జడ్జ్ (అతిధి) అడిగిన ప్రశ్నలకు పిల్లలు ఎంతో చాకచక్యంగా జవాబులు చెప్పి వారిని మెప్పించి మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు. ఇలాంటివి ఇంకా ఎన్నో సాధించడానికి పిల్లల ప్రతిభను తెలుసుకోని ముందుకు వెళ్ళడానికి శ్రీ సాయి చైతన్య పాఠశాల ఎప్పుడు కృషి చేస్తు ముందుంటుందని అన్నారు .



## మూడున్నర ఏళ్ళు ఉన్న పెయ్య పడ్డకు పాలు

- కూచారంలో వింత విచిత్రం

**మనోహరాబాద్, డిసెంబర్ 29 సిరి న్యూస్ :** మూడున్నర ఏళ్ళు ఉన్న పెయ్య పడ్డకు పాలు రావడంతో రైతు కుటుంబం ఆశ్చర్యానికి లోనవుతున్నారు. మండలంలోని కూచారం గ్రామానికి చెందిన రైతు తేలు సురేష్ ముదిరాజ్. అతనికి నాలుగు ఆవులు, రెండు పాడి గేదల తో పాటు దుడ్డేలు, లేగ దూడలు ఉన్నాయి. విచిత్రం ఏమంటే ఈ రైతు పొలంలో ఉన్న పాడి గేదె పిల్ల కు పాలు రావడంతో ఆ రైతు తోపాటు గ్రామస్తులు ఆశ్చర్యానికి గురిచేస్తున్నారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మూడున్నర ఏండ్ల పేయ్య దూడకు మిగతా దూడపిల్లలు పాలు చీకడంతో రైతు సురేషు పరిశీలించారు. ఆ పేయ్య దూడకు పాలు పితకడంతో పుష్కలంగా పాలు వస్తున్నాయి. కానీ పొదుగు కనిపించదు. పాలు మాత్రం పుష్కలంగా వస్తున్నాయి. ఇదేమి వింత అని పలువురు ఆశ్చర్యానికి లోనవుతున్నారు.

## న్యూ ఇయర్ వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలి

- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు



**మెదక్, డిసెంబర్ 29(సిరిన్యూస్) :** నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకోవా లని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు సూచించారు. ప్రమాదాలకు దూరంగా ఉండేందుకు పిల్లలు, పెద్దలు కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే వేడుకలు జరుపుకోవాలని,పోలీసు శాఖ జారీ చేసిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు. డిసెంబర్ 31 రాత్రి 8 గంటల నుంచే జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం నిరంతర పెట్రో లింగ్ నిర్వహిస్తుందని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ లు చేపడతామని పేర్కొన్నారు. ప్రధాన కూడళ్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా చట్ట వ్యతిరేక చర్యలను గుర్తించి, నిబంధనలు ఉల్లంఘించిన వారి పై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బం దులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశా ల్లో వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. డిసెంబర్ 31 రాత్రి ఎలాంటి ఆర్గనైజ్డ్ వేడుకలకు పోలీసు అనుమతి లేదని, టపాసులు మరియు డీజేలు పూర్తిగా నిషేధమని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్లు తొలగించి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేయడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం, మైనర్లకు మద్యం విక్రయించడం నేరమని తెలిపారు. రహదారులు బ్లాక్ చేయడం, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడం, వీధి దీపాలు ధ్వంసం చేయడం, నిషేధిత డ్రగ్స్, గంజా వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరిగితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మద్యం దుకాణాలు నిర్ణీత సమయాల్లోనే మూసివేయాలని, బహిరంగ ప్రదేశాలు మరియు ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏ కార్యక్రమం నిర్వహించినా ముందస్తు పోలీసు అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. న్యూ ఇయర్ ఆఫర్ల పేరిట సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున, ఆన్లైన్లో అపరిచితులకు వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్ నంబర్లు ఇవ్వవద్దని ప్రజలను హెచ్చరించారు.నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీసు అధికారులను లేదా డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు సేవలను వినియోగించుకోవాలని సూచించారు.



## పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మెదక్, డిసెంబర్ 29(సిరిన్యూస్) :** పిఆర్టియూ టీఎస్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను మెదక్ జిల్లా పిఆర్టియూ టీఎస్ జిల్లా అధ్యక్షులు మేడి సతీష్ రావు, ప్రధాన కార్యదర్శి సామ్యా నాయక్, జిల్లా గౌరవ అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్గార్లతో కలిసి జిల్లా కలెక్టరేట్ కార్యా లయంలో సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించే ఏకైక సంఘం పిఆర్టియూ మాత్రమేనని తెలిపారు. పిఅర్సీ నీ వెంటనే ప్రకటించి, పెండింగ్ డిఏ లు, బిల్లులు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గజవాడ మహేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శిలు, రాష్ట్ర,జిల్లా ,మండల బాధ్యులు మరియు సంఘ ప్రాథమిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కులు పంపిణీ

**అల్లాదుర్గం.. సిరి న్యూస్ డిసెంబర్ 29)** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులులను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. సందర్భంగా వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి శేషారెడ్డి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం పేదింటి ఆడపడుచులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పేద ప్రజల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని, ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుభాష్ రావు,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, ప్రధాన కార్యదర్శి బాల కిషన్, సర్పంచులు మద్దూరు సౌమ్య, హరికృష్ణ, శశిధర్ రెడ్డి, వీరప్ప, నాయకులు బాలరాజ్, చెన్నప్ప, సదానందం, మద్దూరి సురేష్ గౌడ్, ప్రభు, తదితరులున్నారు.



# ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన ఫీల్డ్ అసిస్టెంట్

- విచారణ చేసిన డిఆర్డిఏ పిడి
- ఫీల్డ్ అసిస్టెంట్

**జింక లింగం పై సస్పెన్షన్ వేటు**

**తూప్రాన్ డిసెంబర్ 29 సిరి న్యూస్:** తూప్రాన్ మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి, ఫీల్డ్ అసిస్టెంట్ జింక లింగం ఇటీవల నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల నియమావళి) ని ఉల్లంఘించి బహిరంగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు ఆరోపణలు రావడంతో ఆయనను విధుల నుంచి తాత్కాలికంగా సస్పెన్షన్ చేస్తూ సోమవారం రోజు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి గ్రామస్తులు హేమ బిక్షపతి, కత్తుల స్వామి, నల్లా ప్రవీణ్, మేఘావత్ నరేష్ నాయక్, బుక్య శేఖర్ నాయక్ లు వీడియోలు, ఫోటోలు సహా పూర్తి డాక్యుమెంటరీ ఆధారాలతో తూప్రాన్ ఎంపీడీఓకు, ఎన్నికల కమిషన్ కు, జిల్లా కలెక్టర్ కు, డి.అర్.డి.ఏ పిడి లకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎంపీడీఓ, ఫీల్డ్ అసిస్టెంట్ జింక లింగంపై తగిన చర్యలు తీసుకోవాలని డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు సిఫార్సు చేశారు. ఈ మేరకు డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ విచారణ నిర్వహించి, ఎన్నికల నియమావళి ఉల్లంఘన నిర్ధారణ కావడంతో ఫీల్డ్ అసిస్టెంట్ జింక లింగాన్ని విధుల నుంచి తొలగిస్తూ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సస్పెన్షన్ ఉత్తర్వులను అమలు చేయాలని డిసెంబర్ 29న తూప్రాన్ ఎంపీడీఓకు ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి, ఫీల్డ్ అసిస్టెంట్ జింక లింగం, ఇటీవల నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌తో పాటు వర్తించే ఎన్నికల చట్టాలు, ప్రభుత్వ సేవా నియమావళిని ఉల్లంఘించి బహిరంగంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు ప్రాథమిక విచారణలో నిర్ధారణ కావడంతో ఆయనను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ వ్యవహారానికి సంబంధించి గ్రామస్తులు హేమ బిక్షపతి, కత్తుల స్వామి, నల్లా ప్రవీణ్, మేఘావత్ నరేష్ నాయక్, బుక్య శేఖర్ నాయక్ లు వీడియోలు, ఫోటోలు మరియు ఇతర డాక్యుమెంటరీ ఆధారాలతో తూప్రాన్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై ప్రాథమిక విచారణ అనంతరం సంబంధిత ఉద్యోగిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు సిఫార్సు చేశారు. దీనిపై స్పందించిన డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ సమగ్ర విచారణ నిర్వహించి, ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా ఎన్నికల నియమావళి, ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నియమావళి ని ఉల్లంఘించినట్లు తేల్చారు. ఈ మేరకు సంబంధిత ఉద్యోగిని తక్షణమే విధుల నుంచి తొలగిస్తూ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సస్పెన్షన్ ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలని డిసెంబర్ 29న తూప్రాన్ ఎంపీడీఓకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జింక లింగం నీ వీధుల నుంచి సస్పెన్షన్ తో పాటు పోలీసులు కేసు నమోదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# గోవా టూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం



- ఇద్దరు మృతి,

**ఒకరి పరిస్థితి విషమం..**

**నర్సాపూర్, డిసెంబర్ 29,(సిరి న్యూస్)** గోవా టూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం విషాద ఘటన నింపింది. తల్లిదండ్రులకు తీరని కష్టాన్ని మిగిలిచ్చింది. సమాచారం విని కుటుంబీకులలో, స్థానికులలో ప్రతి ఒక్కరి కళ్ళల్లో కన్నీళ్లు తెప్పించాయి. ఎంతో భవిష్యత్తు ఉన్న కొడుకుల మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. గోవాకు వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమం, మరి కొందరు తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటన నర్సాపూర్ పట్టణంలో తీవ్ర కలకలం రేపింది.వివరాల్లోకెళితే నర్సాపూర్ కు చెందిన 15 మంది యువకులు (స్నేహితులు) మూడు వాహనాలలో గోవా టూర్ కు వెళ్లి అందరూ సరదాగా గడిపి తిరిగి వస్తుండగా మహారాష్ట్రలోని సోలాపూర్ సమీపంలోకి రాగానే ఒక వాహనం కారు టైర్లు పగిలిపోయి బోల్తా పడింది . దాంతో అందులో ప్రయాణిస్తున్న యువకులు రిహాన్, పవన్ కుమార్ ఇద్దరు అక్కడి కక్కడే మృతిచెందగా, మరి ఒకడు కమ్రుద్దీన్ తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉండి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. మరికొంతమందికి అఫ్సాన్,మరొకడు స్వల్ప గాయాలు అయ్యాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు .






# పరుగు పందెంలో జిల్లాకు రజతం

## పట్టుదలే గెలిపించింది



**మెదక్, డిసెంబర్ 29(సిరిన్యూస్) :** ఒక వైపు ఉద్యోగ బాధ్యతలు, మరో వైపు గెలవాలన్న తపనతో పోలీస్ శాఖకు వన్నెతెచ్చిన కలెక్టర్ గన్ మెన్ ప్రభాకర్ గౌడ్. ప్రభాకర్ గౌడ్ కలెక్టర్ (గన్ మెన్) అంగరక్షకుడు గా విధులు నిర్వహిస్తూనే పట్టుదల అంకుటిత దీక్షతో కరీంనగర్ స్టేడియంలో జరిగిన 11 వ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ లో 800 మీటర్ల పరుగు పందెంలో రజత పతకాన్ని సాధించి జిల్లా కు ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. ప్రభాకర్ గౌడ్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలు క్రమశిక్షణ ఒకవైపు, ఏదో సాధించాలనే తపన మరొకవైపు అతని విజయం వైపు నడిపించాయని ఇదే స్ఫూర్తి భవిష్యత్తులో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మరెన్నో పథకాలు సాధించి జిల్లాకు గుర్తింపు తేవాలన్నారు. ప్రభాకర్ ను పలువురు ఉద్యోగులు ప్రశంసించి శుభాకాంక్షలు తెలిపారు.



# మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడికి సన్మానం

**వెల్దుర్తి,డిసెంబర్ 29, (సిరి న్యూస్):** వెల్దుర్తి మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షునిగా ఎన్నికైన మన్నే వారు జలాల్పూర్ గ్రామ సర్పంచ్ రంగి కృష్ణను వెల్దుర్తి మండల మాజీ ఎంపీపీ సునీత ప్రతాప్ రెడ్డి వారి స్వగృహంలో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ సర్పంచుల ను కలుపుకొని గ్రామ అలాగే మండల అభివృద్ధికి కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన రంగి కృష్ణకు సూచించారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి



సదాశివపేట, డిసెంబర్ 29 (సిరి న్యూస్): ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రవీంద్రనాథ్ ఉద్యోగ విరమణ సన్మాన సభ కార్యక్రమము ఎస్ రవికుమార్ అధ్యక్షతన బసవ సేవాసదన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎం ఎల్ ఏ కుమారుడు చింత సాయి, శంకర్ ఎం ఈ ఓ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమేనని ముఖ్యంగా ఉపాధ్యాయులకు పదవి విరమణ తర్వాత వారికి రోజులు తొందరగా గడవన్నట్లుగా అనిపిస్తుంది అన్నారు. పదవిలో ఉన్నప్పుడు ప్రతిరోజు విద్యార్థులకు పాఠాలు చెబుతూ వారి యొక్క జ్ఞానాన్ని విద్యార్థులకు పంచుతుంటారు. పదవి విరమణ తర్వాత కుటుంబ సభ్యులకు మీ విలువైన సమయాన్ని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జయసుధ కాంప్లెక్స్ హెడ్ మిస్ట్రెస్, బి. తుకారాం టీజీ హెచ్ఎంఏ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి, ఎల్. సంజీవరావు టీజీ హెచ్ఎంఏ జిల్లా అధ్యక్షులు, పి. సుధాకర్ ఎం ఎన్ ఓ సదాశివపేట, మానయ్య పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు, టి. అనంతరాం, జిటిఏ జిల్లా అధ్యక్షులు, పి. ప్రసాద్ టి టి యు జిల్లా అధ్యక్షులు వివిధ ఉద్యోగ సంఘాల మండల జిల్లా నాయకులు, వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సదాశివపేటలోని ప్రముఖ వ్యక్తులు, పూర్వ విద్యార్థులు, చిన్ననాటి స్నేహితులు, బంధువులు, ఆత్మీయ మిత్రులు, కుటుంబ సభ్యులు, ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల సదాశివపేట ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు రవీంద్రనాథ్ ఉద్యోగ విరమణ సభ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# మల్కాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశం



తూప్రాన్ డిసెంబర్ 29 సిరి న్యూస్ : తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశాన్ని సోమవారం రోజు సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు గ్రామంలోని పలు వార్డులలో నెలకొన్న సమస్యలను వార్డు సభ్యులు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు మంచినీరు వీధిలైట్లు ఇందిరమ్మ ఇండ్లు డంపింగ్ యార్డ్ రాక్ గార్డెన్ స్మశాన వాటిక పల్లె ప్రకృతి వనం స్వచ్ఛభారత్ సీసీ కెమెరాల వంటి అంశాలను సమావేశంలో ప్రధానంగా చర్చించారు మల్కాపూర్ గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు గ్రామస్తులు యువత సహకరించాలని ఈ సందర్భంగా సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు జిపిఓ విజయలక్ష్మి లైన్ మెన్ నర్సింలు పాలకవర్గ సభ్యులు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్ వివో ఏ సంతోష తదితరులు పాల్గొన్నారు

# అధికారులు ప్రోటోకాల్ పాటించాలి



అల్లాదుర్గం, ( డిసెంబర్ 29) సిరి న్యూస్ : అధికారిక కార్యక్రమాలలో ప్రోటోకాల్ సంబంధిత అధికారులు పాటించడం లేదని మండల పరిధిలోని చేవేళ్ల సర్పంచ్ మచ్చందర్ సోమవారం తాసిల్దార్ మల్లయ్య కు ఫిర్యాదు చేశారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద కళ్యాణ్ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీలు లో గ్రామ సర్పంచు అయినా తనతో కాకుండా ఏలాంటి ప్రోటోకాల్ లేని నాయకునితో తమ గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులు ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులు అధికారిక కార్యక్రమాలలో హల్చల్ చేస్తున్న, చెక్కులు పంపిణీ చేస్తున్న అధికారులు చూస్తూ చూడనట్లు ఉండడం ఏమిటని . ప్రజలు ఎన్నుకున్న సర్పంచ్ పదవిలో ఉన్న తమలాంటి వారిని అగౌరపరిచారని, దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మరల ఇలాంటి తప్పిదం జరగకుండా మండల అధికారులు ప్రోటోకాల్ పాటించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. అప్పాజీపల్లి సర్పంచ్ రవి, నాయకులు సూర్యకుమార్, సిహెచ్. సంగమేష్, శ్రీశైలం, కుమార్, శ్రీశైలంలున్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన నూతన పాలకవర్గం



నార్సింగి, డిసెంబర్ 29 (సిరి న్యూస్) : ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల లో ఇచ్చిన హామీ ప్రకారం తన స్వంత నిధులతో నార్సింగి పట్టణ కేంద్రం 11 వ వార్డు సభ్యురాలిగా గెలిచిన దండె సిమ్రాన్ మహేష్ సోమవారం రెండు బోరు మోటార్లను సుభాష్ గల్లీ లో, 10 వ వార్డు సభ్యురాలు జీవిత రాజశేఖర్ మురుగు కాలువ నిర్మాణం తో అభివృద్ధి కార్యక్రమాలను నార్సింగి సర్పంచ్ ఆకుల సుజాత మల్లేశ్ గౌడ్, ఉప సర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి, ఈఓ అంజి రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సిమ్రాన్, జీవిత మాట్లాడుతూ ఎన్నికలలో తన వార్డు ప్రజలు తమ సమస్యలను తెలిపారని, వాటిని తీరుస్తామని హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీల మేరకు నేడు జీవిత తన స్వంత నిధులతో రెండు బోరు మోటార్లను ఏర్పాటు చేశామని అన్నారు. వార్డులలో ఉన్న అన్ని సమస్యలను సర్పంచ్ సుజాత గౌడ్, ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డి, వార్డు సభ్యుల సహకారంతో తప్పకుండా తీరుస్తామని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత గౌడ్, ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డి, పాలక వర్గం సభ్యులు గ్రామ అభివృద్ధి కి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. గ్రామం లో ఉన్న సమస్యల పై తమకు అవగాహన ఉందని, తామందరం కలిసి కట్టుగా కృషి చేసి అన్ని వార్డులలో తిష్ట వేసిన సమస్యలను తీర్చడం తో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ నార్సింగి ని అభివృద్ధి పథంలో ముందుంజలో ఉంచుతామని సర్పంచ్ సుజాత గౌడ్, ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డి అన్నారు. మాజీ వైస్ ఎంపీపీ మల్లేశ్ గౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందుల పంపిణీ



తూప్రాన్ డిసెంబర్ 29 సిరి న్యూస్ : తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో జిల్లా పశు వైద్య శాఖ పశు సంవర్ధ శాఖ ఆదేశాల మేరకు సోమవారం తూప్రాన్ మండలం పశు వైద్య ఉపకేంద్రం ఇస్లాంపూర్ శాఖ ఆధ్వర్యంలో మేకలు గొర్రెలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు వెటర్నరీ సీనియర్ అసిస్టెంట్ లింగమూర్తి మాట్లాడుతూ మేకలు గొర్రెలకు నట్టల నివారణ మందులను వెయ్యడం జరిగిందని మేకల గొర్రె కాపర్ల సంక్షేమంతో పాటు జీవాలు ఆరోగ్యవంతంగా ఉండటమే కాకుండా వాటి జీర్ణశక్తి మరింత మెరుగు పడుతుందని పాడి పరిశ్రమ రైతులకు లాభసాటిగా ఉంటుం దని తెలిపారు అంతేకాకుండా గొర్రెలు మేకలు పశువులకు సంబంధించి డైరీలను నిర్వహించే నిర్వాహకులు రైతులు సరైన సమయంలో నట్టల నివారణ క్రమం తప్పకుండా వాడాలని తెలిపారు. గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న ఈ సేవలను అభినందించారు పాడి రైతుల అభివృద్ధి కోసం మల్కాపూర్ లో పశు వైద్య ఉపకేంద్రం ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర అశోక్ సిబ్బంది రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు..

## ప్రజా సమస్యల సత్వరా పరిష్కారానికే ప్రజావాణి..!



• జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, డిసెంబర్ 29(సిరిన్యూస్) : ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోని సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. సోమవారం మొత్తం 64 ఫిర్యాదులు స్వీకరించారు. అందులో భూ భారతి 21, ఇందిరమ్మ ఇండ్లు 11, పెన్షన్ 12, ఇతర సమస్యలపై 20 దరఖాస్తులు సమర్పించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాసరావు డిఆర్ఓ భుజంగరావు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న రియల్టర్లు

**నార్సింగి, డిసెంబర్ 29 (సిరి న్యూస్)** : రియల్టర్లు తమ స్వలాభం కోసం సరైన అనుమతులు లేకుండా వెంచర్లు వేస్తూ ప్రభుత్వ ఖజానా కు గండి పెట్టడమే కాకుండా పరిసర రైతులకు కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇక విషయానికి వస్తే మండల పరిధిలోని శంఖాపూర్ గ్రామంలో సర్వే నం. 278/పీ, 279/పీ లలో గల 2.48 ఎకరాల లో అనుమతులు తీసుకుని, దాని తో పాటు సర్వే నం 280, 281 లో గల 2.07 ఎకరాలలో ఎలాంటి అనుమతులు లేని భూమిలో శ్రీకర హౌసింగ్ పేరుతో వెంచర్ ను ఏర్పాటు చేశారు. వెంచర్ ఏర్పాటు చేయడం తో పాటు ఎలాంటి అనుమతులు లేకుండా చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, గేట్ ఏర్పాటు చేశారు. ప్రహరీ గోడ నిర్మాణం, గేట్ అమర్చి తాళం వేయడం తో వెంచర్ వెనుక వైపు పొలాలు ఉన్న రైతులకు తమ పొలాలకు రాకపోకలకు సాగించడానికి, వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్ తీసుకుని పోవడానికి ఇబ్బందులు ఎదురు కొంటున్నారు. గోడ నిర్మాణం సమయం లో సంబంధిత రైతులు అభ్యంతరం తెలిపితే తమ భూములను కాపాడడానికి గోడ, గేట్ నిర్మిస్తున్నామని, తాళం చెవి గ్రామానికి చెందిన వ్యక్తి (వెంచర్ వాచ్మెన్) వద్ద ఉంచుతామని, మీకు అవసరమైనప్పుడు గేట్ తెరుస్తామని వెంచర్ వారు హామీ ఇచ్చారు. 15 అక్టోబర్ నాడు గేట్ తెరవకుండా తమకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పంట చేతికి అంది వచ్చే సమయం లో ఇదేంటని, దారి ఇస్తామని ఇబ్బందులకు గురి చేయడం ఏమిటని ప్రశ్నిస్తూ రైతులు వెంచర్ ముందు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న శంఖాపూర్ పంచాయతీ కార్యదర్శి మౌనిక రైతుల సమక్షం లో వెంచర్ నిర్వాహకులతో మాట్లాడి సమస్యను తీర్చారు. మళ్ళీ సోమవారం ఉదయం రైతులు తమకు నాట్లు వేయడానికి తాళం తీయడం లేదని, గత నెల రోజుల నుంచి ఇబ్బంది పెడుతున్నారని, నారు ముదిరిపోతుందని, నాట్లు వేసే సమయం కూడా మించి పోతుందని, తాము వ్యవసాయం చేయడం, బ్రతకడం ఎలా అని ఆందోళన పడుతూ వెంచర్ ముందు రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. పంచాయతీ కార్యదర్శి మౌనిక చేరుకుని రైతులను సముదాయించడానికి ప్రయత్నించారు. కానీ, రైతులు ఆర్డీఓ రావాలని, తమ సమస్యను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ ఆందోళన కొనసాగించారు. స్థానిక తహసీల్దార్ గ్రేస్ బాయి, ఆర్ ఐ మేఘన, జీపీఓ వైష్ణవి తో పాటు చేరుకుని రైతులతో చర్చించారు. గతం లో కూడా పంచాయతీ కార్యదర్శి మౌనిక సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించారని, వెంచర్ నిర్వాహకులు తాత్కాలికంగా తాళం తీసి మళ్ళీ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆర్డీఓ వచ్చి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని పట్టు పట్టారు. తాము దారి విషయమై మూడు నెలల క్రితం ప్రజా వానిలో కలెక్టర్ కు దరఖాస్తు చేశామని అన్నారు. గత వారం లో ఇదే విషయమై డీపీఓ కు కూడా దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు. గత వారం లో తహసీల్దార్ రైతులను పిలిపించి సర్వేయర్ ట్రైనింగ్ లో ఉన్నారని, తిరిగి వచ్చాక సర్వే జరిపి పరిష్కరిస్తానని అన్నారని, ఇప్పటి వరకు ఎలాంటి పరిష్కారం జరగలేదని వాదించారు. ఇలా సాగదీస్తూ పోతే తాము నాట్లు వేసేది ఎప్పుడని, వ్యవసాయం చేయకపోతే ఎలా బ్రతకాలని, తమకు చావే శరణ్యం అని ఆక్రోశాన్ని వ్యక్తం చేశారు. తహసీల్దార్ గ్రేస్ బాయి, స్థానిక ఎస్ఐ బీమరి సృజన రైతులను సముదాయిస్తూ వెంచర్ నిర్వాహకులతో మాట్లాడి సమస్యను శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు. వీలైనంత త్వరగా సర్వే జరిపి నక్షా లో రోడ్డు ఉంటే ఖచ్చితంగా రోడ్డు ను వదిలేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వెంచర్ నిర్వాహకులతో ఫోన్ లో మాట్లాడి గెట్ తాళం తీసే విధంగా తాళం చెవులు రైతులకు అందుబాటులో ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శి వద్ద ఉంచేలా ఒప్పించారు.







**కొసమెరుపు**

పూర్తి స్థాయిలో అనుమతులు లేకుండా, చుట్టూ గోడ నిర్మాణం, గేటు అమర్చడం, రైతులను ఇబ్బందులకు గురి చేయడం జరిగినా, అధికారులు శాశ్వత పరిష్కారం చూపలేక పోయారు. ఇకనైనా అధికారులు సరైన చర్యలు తీసుకుని రైతుల దారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతారా వేచి చూడాల్సిన విషయం.



## కొప్పోలు శ్రీ ఉమా సంగమేశ్వర స్వామి

# ఆలయ కమిటీ ఏర్పాటు

**పెద్ద శంకరంపేట డిసెంబర్ 29( సిరి న్యూస్)** : కొప్పోలు శ్రీ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీని బసవ కళ్యాణ్ పీఠాధిపతి శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా కుంట పరమేశ్వర రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా రాయిని మధు సూదన్,కోశాధికారిగా కంటిగారి రాజ శేఖ రెడ్డిల నునియ మించారు. అనంతరం ఆలయ అభివృద్ధిపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆలయ పరిసరాల సౌకర్యాల అభివృద్ధిలో భాగంగా ఆలయ ఆవరణలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద ఉన్న సీసీ రోడ్డుకు మరమ్మతుల నిమిత్తం కొప్పోలు మురళీ గౌడ్ రూ.2 లక్షల విరాళాన్ని కమిటీకిఅందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు బాపు సెట్ సీతా రామరావు దేశ్పాండే, మురళీధర్ గౌడ్, గాండ్ల సంగమేశ్వర్, కందుకూరు రవీందర్,కుమ్మరి శంకరయ్య, మాజీ ఎంపీడీఓ రమేష్, ఏం ఆర్ ఓ చంద్రశేఖర్, సతీష్ గౌడ్, గాండ్ల సర్వేశ్వర్ కన్నయ్య గారి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు..

# అర్ధవంతమైన లక్ష్యాలను సాధించాలి

- యువతకు జేఎన్ యూ ప్రొఫెసర్ డాక్టర్ గుడవర్తి అజయ్ ఉద్బోధ



**పటాన్ చెరు, డిసెంబర్ 29, (సిరి న్యూస్)** : నేటి తరం విద్యార్థులు అర్ధవంతమైన లక్ష్యాలను సాధించాలనీ, సమాజానికి సృజనాత్మకంగా దోహదపడాలని న్యూఢిల్లీ లోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయం (జేఎన్ యూ)లోని రాజకీయ అధ్యయనాల కేంద్రం అసోసియేట్ ప్రొఫెసర్, ప్రముఖ రాజకీయ సిద్ధాంతకర్త, విశ్లేషకుడు డాక్టర్ అజయ్ గుడవర్తి సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) లోని రాజకీయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం 'జెన్ జీ (నేటి యువత) - భారత ప్రజాస్వామ్య భవిష్యత్తు' అనే అంశంపై ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ప్రజాస్వామ్యంలో జెన్ జీ యొక్క ప్రమేయం పై సూక్ష్మ అవగాహనను అందించారు. విలువలు, నీతి, రాజకీయ పద్ధతులలో వేగవంతమైన అంతర్గత మార్పులను డాక్టర్ అజయ్ ప్రముఖంగా ప్రస్తావించారు. జెన్ జీ రాడికల్ వ్యక్తిత్వం, సామాజిక ఉదాసీనత ను ప్రదర్శిస్తున్నప్పటి కీ, అది ఏకకాలంలో తక్కువ పక్షపాతంతో, మరింత సమ్మిళితం గా ఉంటుందని అభిప్రాయపడ్డారు. సమకాలీన యువత నేతృత్వం లోని రాజకీయ ఉద్యమాలు ఎక్కువగా నాయకత్వం లేనివి, ఎపిసోడిక్ గా ఉన్నాయని, సామూహిక రాజకీయాల సాంప్రదాయ భావనలను పునర్నిర్మించే సైద్ధాంతిక బోధన కంటే ఆదర్శ ప్రాయమైన చర్య ద్వారా నడపబడు తున్నాయని అన్నారు. జెన్ జీను వర్ణించే విశ్వాసం, ఆందోళన యొక్క వైరుధ్యాలను డాక్టర్ అజయ్ గుడవర్తి మరింత విపులీ కరించారు. దీనిని సరళీకరణ అనంతర యుగంలో కుంచించుకు పోతున్న ఆర్థిక అవకాశాలతో పాటు విస్తరించిన సామాజిక ప్రజాస్వామ్యానికి అనుసంధానించారు. నేటి యువత రాజకీయాలను రూపొందించడంలో గుర్తింపు, రాజకీయ ఆత్మాశ్రయత, వినియోగం యొక్క పెరుగుతున్న కలయికను కూడా ఆయన నొక్కి చెప్పారు. చివరగా విద్యార్థులు, పలువురు అధ్యాపకులతో ముఖాముఖీ చర్చించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని సుప్రీ రంజన్ సమన్వయం చేశారు. జీఎస్ హెచ్ఎస్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు, డాక్టర్ మయాంక్ మిశ్రా, రిషిజా సింగ్, పలువురు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోటి రూపాయలు ఎక్కడా రేవంత్ సార్



**పటాన్ చెరు, డిసెంబర్ 29, (సిరి న్యూస్):** సిగాచి పరిశ్రమలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల నష్ట పరిహారము విషయం ఏమైందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వర రావు ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. నేడు ఇస్నాపూర్ మున్సిపల్ కార్యాలయంలో సిగాచి పరిశ్రమలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు డెత్ సర్టిఫికెట్లు ఇప్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ సీగాచి పరిశ్రమలో ఇప్పటి వరకు 25 లక్షల నష్టపరిహారం మాత్రమే అందిందని అన్నారు. సీగాచి పరిశ్రమలో ప్రమాదం సంభవించి ఆరు నెలలు పూర్తవుతున్న ఇప్పటి వరకు మిగతా 75 లక్షల నష్ట పరిహారము ఎందుకు చెల్లించడం లేదని పరిశ్రమ యాజమాన్యాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన సమాధానం ఇవ్వాలన్నారు. పరిశ్రమ సీఈఓ అమిత్ రాజును అరెస్టు చేసి రిమాండ్ కు పంపించ గానే సరిపోదన్నారు. ఆరు నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కోటి రూపాయల మాట గాలి మాటగా మారిందని అన్నారు. గత ఆరు నెలలుగా సీఐటీయూ ఆధ్వర్యంలో కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించ క పోవడం శోచనీయమన్నారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాల కు ప్రతి ఒక్కరికి ఇస్నాపూర్ మున్సిపల్ కార్యాలయం నుండి డెత్ సర్టిఫికెట్లు ఇవ్వాలని, సిఐటియు డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తమ డిమాండ్ మేరకే ఈ రోజు సర్టిఫికెట్ లు అందించారన్నారు. పూర్తిగా నష్టపరిహారం చెల్లించేంత వరకు కార్మికుల పక్షాన ఉండి సిఐటియు నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నల్ల గండ్ల రాజు, సంగారెడ్డి జిల్లా జే ఏ సీ కన్వీనర్ వై అశోక్ కుమార్, కార్మికుల కుటుంబాలు పాల్గొన్నారు.

# నష్టపరిహారం చెల్లించిన తర్వాత పనులు

**ఝరాసంగం డిసెంబర్ 29 సిరి న్యూస్:** మండల పరిధిలోని ఎల్గొయి గ్రామ శివారు లోని సర్వే నెంబర్ 54,64 ఎక్స్ వేటర్ తో కొనసాగుతున్న నిమ్జ్ పనులు సోమవారం భూ నిర్వాసితులైన నర్సింలు, డేవిడ్, సందీప్ లు అడ్డుకున్నారు. 2013 చట్టం ప్రకారం తమకు పరిహారం అందజేయడంతో పాటు భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు పునరావాసం కల్పించాలన్నారు. అసలైన పట్టదారులకు నష్టపరిహారం ఇప్పటివరకు అందలేదన్నారు. తగిన పంట నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు చేపట్టాలన్నారు.



# క్రీడాకారులకు అండగా ఎమ్మెల్యే జిఎంఆర్

- జాతీయ స్థాయి ఖో ఖో క్రీడలలో పాల్గొంటున్న తెలంగాణ జూనియర్ జట్టుకు సొంత నిధులచే ట్రాక్ సూట్ల పంపిణీ





**పటాన్ చెరు, డిసెంబర్ 29 (సిరి న్యూస్) :** క్రీడాకారులకు అండగా నిలుస్తూ క్రీడలపై తనకున్న మమకారాన్ని చాటుకుంటున్నారు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. త్వరలో కర్ణాటక రాజధాని బెంగళూరు కేంద్రంగా జరగనున్న జాతీయ స్థాయి ఖో ఖో జూనియర్స్ పోటీలకు హాజరవుతున్న తెలంగాణ జట్టుకు లక్ష రూపాయలు సొంత నిధులచే 30 ట్రాక్ సూట్లను అందించారు. సోమవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులకు ట్రాక్ సూట్లను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖో ఖో జూనియర్స్ జట్టులో ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాల నుండి మెరుగైన ప్రదర్శనలతో జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ క్రీడలకు కేంద్రంగా పటాన్ చెరు ని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

# పట్టణ పద్మశాలి సంఘం-1 మహిళలచే క్యాలెండర్ ఆవిష్కరణ



**సదాశివపేట. డిసెంబర్ 29. (సిరి న్యూస్ )** సదాశివపేట పద్మశాలి పట్టణ సేవా సంఘం-1 ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ పట్టణ పద్మశాలి మహిళలు ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు గుండు సత్యనారాయణ రాష్ట్ర యువజన అధ్యక్షుడు గండమల్లి రాజు హాజరై మాట్లాడుతూ సదాశివపేటలో భవన నిర్మాణం చేపట్టండి మా వంతు సహకారం అందిస్తాము మున్సిపల్ ఎన్నికల్లో పద్మశాలీలు పోటీచేయాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన మునిపల్లి విశ్వనాథం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేశారు. పద్మశాలీలకు నేను అభివృద్ధి చేస్తాను, భవన నిర్మాణం చేస్తాను చెప్పి ఇప్పటివరకు పద్మశాలీ పెద్దలను పిలిచి ఇప్పటివరకు సమావేశం నిర్వహించకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐక్యతతో పద్మశాలి మన ఎమ్మెల్యే అని ఓటు వేస్తే పద్మశాలీలకు ఏ మేలు జరిగిందని ప్రశ్నించాడు. మార్కండేయ భవనము ఈ మధ్యలో కొంతమంది అందరిదీ అని చెప్పి పేపర్ ప్రకటనలు ఇచ్చి పద్మశాలీలను మోసం చేస్తున్నారు. పద్మశాలీలపై చిత్తశుద్ధ ఉంటే ఇప్పటికైనా అన్ని దైవాల కమిటీ సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి సదాశివపేట పట్టణ భవనంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ దేవా కమిటీ కార్యదర్శిలు సభ్యులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

## వర్కింగ్, డెస్క్ జర్నలిస్టుల సంక్షేమమే టీయుడబ్ల్యూజే ధ్యేయం



- 252 జీవోపై అపోహలు వద్దు
- మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి పై నిందలు తగదు
- సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి

**సంగారెడ్డి, డిసెంబర్ 29 (సిరి న్యూస్):** వర్కింగ్ జర్నలిస్టులు అందరితో పాటు డెస్క్ జర్నలిస్టులందరికీ కూడా బస్ పాస్ లతో సహా, ఇతర అన్ని సంక్షేమ పథకాలు వారికి వర్తిస్తాయని టీయూడబ్ల్యూజే (ఐ జేయు) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, ఎలక్ట్రానిక్ విభాగం జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పేర్కొన్నారు. ఈ విషయంలో కొంతమంది అనేక అనుమానాలు, అపోహలు కల్పిస్తున్నారని వారు సోమవారం పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి విషయంలో తమ సంఘం ఏనాడు కూడా వెనకడుగు వేయలేదని, రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటం చేస్తున్నామని జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి స్పష్టం చేశారు. తమ సంఘం మడమ తిప్పని పోరాటం చేయడం వల్లనే, గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు కూడా అక్రిడేషన్ కార్డులు వచ్చిన సంగతిని మరిచిపోరాదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాకుండా బస్సు పాసులను అందరికీ ఇచ్చే విధంగా కృషి చేసింది కూడా తమ సంఘమేనని వివరించారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డు లు మంజూరు చేయించింది కూడా తమ సంఘమేనని వెల్లడించారు. అర్హులందరికీ ఇంటి స్థలాలు వచ్చే విధంగా కృషి చేసిన సంగతి వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ తెలుసునని యాదగిరి పేర్కొన్నారు. 252 జీవో ద్వారా 13 వేల మందికి అక్రిడేషన్ కార్డులు తగ్గుతాయని పూర్తిగా అవాస్తవమని అన్నారు. కొందరు పనిగట్టుకొని చేస్తున్నందుకు ప్రచారాన్ని విజ్ఞులైన జర్నలిస్టులు ఖండించాలని కోరారు..

## బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్




**జహీరాబాద్, 29 డిసెంబర్ (సిరి న్యూస్) :** మాజీ సర్పంచుల బిల్లులను చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తట్టు నారాయణ దిడిగి మాజీ సర్పంచ్ కరుణ్ రాజ్ ,రాయి పల్లి డి సర్పంచ్ విజయ్ లను ఈ రోజు తెల్లవారుజామున ఇంటి వద్ద అరెస్ట్ చేసి జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ ఎన్నాళ్లీ అరెస్టులు రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇప్పటి వరకు పోలీసులు పది పదిహేను సార్లు అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం జరిగిందని మాజీ సర్పంచులు గ్రామ ప్రథమ పౌరులుగా కొనసాగి అప్పులు తెచ్చి గ్రామాల్లో సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మించి వీధి లైట్లు వేయించి ఇలా అనేక కార్యక్రమాలకు గ్రామ పంచాయితీ లో నిధులు లేనప్పటికీ సొంత డబ్బులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సర్పంచులను అగౌరవపరుస్తూ పెండింగ్ బిల్లులను చెల్లించడం చేతగాక పోలీసులచే అక్రమ అరెస్టులను చేయించడం దారుణం అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం ఆపి పెండింగ్ బిల్లులను చెల్లించడానికి చొరవ చూపాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...

# విద్యార్థులకు వైద్య పరీక్షలు

- మండల విద్యాధికారి ఎన్. శంకర్



**సదాశివపేట. డిసెంబర్ 29. (సిరి న్యూస్) :** జెడ్ పి హెచ్ ఎస్ ఆత్మకూరు పాఠశాలలో విద్యార్థులకు చెవి, ముక్కు, గొంతు మరియు కంటికి కి సంబంధించిన ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది . డాక్టర్ అరుణ వారి వైద్య బృందంచే ముక్కు చెవి ,గొంతు, మరియు కళ్ళు అవయవాల పట్ల విద్యార్థులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. ముఖ్యంగా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి లోపాలున్న విద్యార్థులకు కంటి అద్దాలు కూడా అందిస్తామని డాక్టర్లు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, పాఠశాల సిబ్బంది పాఠశాల విద్యార్థులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ గ్రామ సర్పంచ్ వడ్ల నిఖిత బింబాదర్ చారి, ఆత్మకూర్ గ్రామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యూసఫ్ , వార్డ్ మెంబర్ అనంతయ్య , కాంగ్రెస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు బింబాదర్ చారి మాట్లాడుతూ విద్యార్థులు కన్ను, చెవి , గొంతు మరియు కళ్ళు అవయవాల పట్ల శుభ్రంగా ఉండి ఆరోగ్యంగా ఉండాలని సూచించడం జరిగింది. జడ్.పి.హెచ్.ఎస్ ఆత్మకూర్ విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించినందుకు డాక్టర్ బృందానికి పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సందీప్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## నూతన సంవత్సర వేడుకలపై జహీరాబాద్ పోలీసుల మార్గదర్శకాలు




**జహీరాబాద్, డిసెంబర్ 29, ( సిరి న్యూస్) :** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణ కి ప్రతీ ఒక్కరూ కట్టు బడి ఉండాలని జహీరాబాద్ పట్టణ యస్ ఐ. కె. వినయ్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం లో జరిగే వేడుకలకు ముందు జాగ్రత్తగా కొన్ని సూచనలు చేశారు. హైవే ల పైన, రోడ్ల పైన కేక్ కటింగ్ చేయ రాదన్నారు. హోటళ్ళు, రెస్టారెంట్ల వాళ్ళు కూడా సమయ పాలన పాటించాలన్నారు. ఈవెంట్ల లో డ్రగ్స్ లేదా ఇతర నిషేధిత పదార్థాల వినియోగం జరిగితే నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే భారీ జరిమానా, లైసెన్స్ రద్దు తో పాటు జైలు శిక్ష తప్పదన్నారు. ఏ రోజు నగరం అంతటా ప్రత్యేక తనిఖీ బృందాలు ఉంటాయన్నారు. ర్యాష్ డ్రైవింగ్ , బైక్ రేసింగ్, అతివేగం, సైలెన్సర్ శబ్దాల తో ఇబ్బంది కలిగించే వాహనాలను సీజ్ చేస్తామన్నారు. వేడుకల్లో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారి పై షీ టీమ్స్ నిఘా ఉంటుందన్నారు. అత్యవసర సమయంలో ఏదైనా సాయం కోసం వెంటనే డైల్ 100 లేదా 112 కి కాల్ చేయండి. ప్రజలందరూ బాధ్యతాయుతంగా వేడుకలు జరుపుకోవాలని, పోలీసులకు సహకరించాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు కూడా తెలియ జేశారు.

## కనీస సామర్థ్యాలు పెంచేందుకు సమిష్టి కృషి అవసరం



- విద్యా శాఖ జిల్లా మానిటరింగ్ టీం మండలంలో విస్తృతంగా తనిఖీలు

**పటాన్ చెరు, డిసెంబర్ 29, (సిరి న్యూస్):** పాఠశాల విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంచేందుకు సమిష్టి కృషి అవసరమని సంగారెడ్డి జిల్లా విద్యా శాఖ మానిటరింగ్ టీం లీడర్ రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం నాడు ఆయన ఆధ్వర్యంలోని మానిటరింగ్ టీం సభ్యులు పటాన్ చెరు మండలం లోని ఐనోలు, గణపతి గూడా, పోచారం, తదితర పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ లు చేపట్టారు. ఈ సందర్భంగా స్కూల్ రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల కు తప్పని సరిగా కనీస సామర్థ్యాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. మూడవ తరగతి ఎఫ్ ఎల్ ఎస్ పరీక్ష పైన అన్ని పాఠశాల ఉపాధ్యాయు లు దృష్టి పెట్టాలని సూచించారు. పటాన్ చెరు , రామ చంద్ర పురం, అమీన్ పూర్, జిన్నారం, గుమ్మడి దల మండలాలలో ఉన్న ప్రాథమిక పాఠశాలలన్నీ టీలో తమ జిల్లా తనిఖీ బృందం పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు. రికార్డులు రిజిస్టర్లు అన్నీ అప్డేట్ చేసి ఉంచుకోవాలని టీమ్ లీడర్ రామ కృష్ణా రెడ్డి చెప్పారు. ఈ టీమ్ లో దండు జ్యోతి రెడ్డి, లక్ష్మీ తో పాటు, ప్రాథమిక పాఠశాల ఐనోలు స్కూల్ స్టాఫ్ ప్రమీల, లక్ష్మయ్య, ప్రాథమిక పాఠశాల గణపతి గూడ హెడ్ మాస్టర్ సుభాష్, టీచర్ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహార లోపం ఉన్న విద్యార్థులకు సరైన సేవలు అందించాలి



**గుమ్మడిదల, డిసెంబర్ 29( సిరి న్యూస్):** పౌష్టిక ఆహారం లోపం ఉన్న పిల్లలకు ఆరోగ్య సేవలు సరైన తీరులో అందించాలని చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ విజయనిర్మల తెలిపారు. సోమవారం గుమ్మడిదల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని దోమడుగు అంగన్వాడి నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఐదు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలు అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం లోపంతో బాధ పడుతున్న పిల్లల గుర్తించాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ఆకలి పరీక్ష అనేది తప్పకుండా నిర్వహించాలని తెలిపారు అందులో ఏదైనా లోపం ఉన్నట్లు గుర్తించినట్లయితే వారికి వెంటనే ఆరోగ్య సేవలతో పాటు సరైన పౌష్టిక ఆహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. యూనిసెఫ్ ప్రతినిధి సౌజన్య జిల్లా ఎమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శశాంక్, డిప్యూటీ డిఎంహెచ్వో సునంద, డాక్టర్ మధుకర్, సిడిపిఓ జయరాం నాయక్ కలసి గ్రామంలో పౌష్టికాహార లోపంతో ఉన్న పిల్లలను వారికి ఆరోగ్య సేవలు ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఎంపీ హెచ్ఈఓ శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, భాగ్య, శ్రీలక్ష్మి, శశికళ, ఆశ కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.